RNI No.: TELTEL/2023/90269

# తెలంగాణ షాన్

ప్రతి పదం ప్రజల పక్షం

తెలుగు దిన పత్రిక

# TELANGANA SHAAN

Telugu Daily

విలేకరులు కావలెను

తెలంగాణ షాన్

తెలుగు దినపత్రిక

నందు రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ ఇన్చార్జులు
మండలాల వారిగా విలేకరులు కావలెను

ఆసక్తి గల యువతీ యువకులు

సంప్రదించవలసిన మొబైల్
నెంబర్: 99637 08331

Malkajgiri | Volume: 3 Issue: 20 | Wednesday, April 23, 2025 | Editor: RAMANCHARLA SRIKANTH | Pages: 4 | Rs. 4/-

మల్కాజిగిరి | సంపుటి : 3 సంచిక : 20 | బుధవారం, ఏప్రిల్ 23, 2025 | ఎడిటర్: రామన్‌చర్ల శ్రీకాంత్ | పేజిలు : 4 | వెల : రూ.4 /-

# సామాజిక న్యాయం చుట్టూనే రాహుల్ ఆలోచనలు



మనతెలంగాణ/హైదరాబాద్: శాంతితో పాటు సాంకేతిక పురోగతిలో హిరోషిమా ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు సాధించిందని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హిరోషిమాను సందర్శించిన తెలంగాణ బృందం పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై అక్కడి ప్రభుత్వంతో సిఎం రేవంత్ బృందం చర్చించింది. ఈ సందర్భంగా హిరోషిమా డిప్యూటీ గవర్నర్‌తో సిఎం రేవంత్ సమావేశమయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ, హిరోషిమా కలిసి పని చేయగలిగే రంగాలపై విస్తృతంగా చర్చలు జరిపినట్టు ఆయన తెలిపారు. వ్యర్థాల నుంచి ఇంధనం లాంటి క్లీన్ టెక్నాలజీ, మున్సిపాలిటీల్లో వ్యర్థాల ప్రాసెసింగ్, మురుగు నీటి శుద్ధి, పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు, అర్బన్ ఇన్నోవేషన్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, హైదరాబాద్‌లో విపత్తుల నివారణ డిజైన్లు, భూగర్భ మెట్రో ఇంజనీరింగ్, స్మార్ట్ సిటీ సొల్యూషన్స్, పారిశ్రామిక సహకారం, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్, అధునాతన ఉత్పత్తుల తయారీకి హిరోషిమా-తెలంగాణ ఆటోమోటివ్ అండ్ మొబిలిటీ కారిడార్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలను మంత్రి శ్రీధర్‌బాబు ప్రస్తావించారు. వీటితో పాటు విద్య, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, హిరోషిమా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో తెలంగాణలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల మధ్య సంబంధాలు, పరిశోధనలకు సహకారం, తెలంగాణ సంస్కృతీ, శాంతి, పర్యాటకం, పీస్ పార్క్, సాంస్కృతిక ప్రదర్శనలు, బౌద్ధ వారసత్వానికి సహకరించాలని మంత్రి వారిని కోరారు. హిరోషిమా అసెంబ్లీని సందర్శించిన సిఎం అనంతరం హిరోషిమా అసెంబ్లీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించారు. హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ హాల్ సందర్శనకు వెళ్లిన బృందానికి అసెంబ్లీ స్పీకర్ తకాషి నకమోటో, వారి శాసనసభ్యుల బృందం ఘనంగా స్వాగతించింది. హిరోషిమా అంటే ఆశ అని, ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే ఏదైనా సాధ్యమని ప్రపంచానికి నిరూపించిన నగరం హిరోషిమా అని రేవంత్ తెలిపారు. శాంతి, స్థిరత్వం, సమృద్ధి వంటి విలువలను పంచుకుందామని మంత్రి శ్రీధర్‌బాబు హిరోషిమా ప్రభుత్వానికి పిలుపునిచ్చారు. కలిసికట్టుగా మెరుగైన, పచ్చని, సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మిద్దామని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. ఇప్పటికే యాభైకి పైగా జపాన్ కంపెనీలు తెలంగాణలో అద్భుతంగా పనిచేస్తున్నాయని, మరిన్ని కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకురావాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం, శాసనసభ్యుల బృందం రేవంత్ రెడ్డి బృందాన్ని గాంధీ మెమోరియల్, హిరోషిమా పీస్ మెమోరియల్ పార్క్, అణుబాంబు డోమ్‌ల వద్దకు తీసుకెళ్లింది.

# ముక్కు నేలకు రాసి సిఎం రేవంత్ రాజీనామా చేయాలి

రాష్ట్ర ముఖ్యమంత్రిగా, హోం మంత్రి, కొడంగల్ ఎంఎల్ఎగా లగచర్లలో పోలీసులు చేసిన దౌర్జన్యానికి బాధ్యత తీసుకొని రేవంత్‌రెడ్డి ముక్కు నేలకి రాసి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు. దళిత గిరిజనులపై జరిగిన అరాచకాలు, లైంగిక వేధింపులకు బాధ్యత వహించి సిఎం రాజీనామా చేసి క్షమాపణ కోరేవారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఏమాత్రం సిగ్గు లేనందునే ఇంకా సిఎంగా కొనసాగుతున్నారని మండిపడ్డారు. అధికారం మదంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి చెంప మీద కొట్టినట్టుగా జాతీయ మానవ హక్కుల కమీషన్(ఎన్‌హెచ్ఆర్‌సి) రిపోర్ట్ ఇచ్చిందని అన్నారు. లగచర్ల ఆడబిడ్డలను లైంగికంగా హింసించిన పోలీసులను సర్వీస్ నుంచి డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. మూడేళ్లలో మళ్లీ బిఆర్ఎస్సే అధికారంలోకి వస్తుందని, రేవంత్ రెడ్డికి ప్రైవేటు సైన్యంలాగా ఓవరాక్షన్ చేస్తున్న పోలీసు అధికారులను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. రిటైర్డ్ అయి ఏ మూలలో దాక్కున్నా పట్టుకొచ్చి హిసాబ్ కితాబ్ బరాబర్ చేస్తామని అన్నారు. నందీనగర్‌లో నివాసంలో మంగళవారం లగచర్ల బాధితులు కెటిఆర్‌ను కలిసి బిఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం రూ.లక్ష విరాళం ఇచ్చారు.



# మహేశ్ బాబుకు ఇడి నోటీసులు...



టాలీవుడ్ సినీ హీరో మహేష్ బాబుకు ఇడి నోటీసులు ఇచ్చింది. సురానా గ్రూప్ , సాయి సూర్య డెవలపర్‌ల వ్యవహారంలో అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈనెల 27న విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. ఇటీవలే సాయి సూర్య, సురానా గ్రూప్‌లలో ఇడీ అధికారులు సోదాలు చేసిన విషయం విదితమే. యాడ్స్‌లో నటించినందుకు 3.4 కోట్లు తీసుకున్నట్లు ఇడి గుర్తించింది. ప్రమోషన్స్ కింద రెండు కంపెనీల నుండి నగదు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మొత్తం రూ. 5.9 కోట్లు తీసుకున్నారని రూ. 3.4 కోట్ల నగదు, రూ. 2.5 ఆర్‌టిజిఎస్ ద్వారా తీసుకున్నట్లు ఇడి అధికారులు గుర్తించారు. కాగా ఈనెల 16న హైదరాబాదులో సురానా గ్రూప్, సాయి సూర్య డెవలపర్లలో ఇడి అధికారులు సోదాలు చేసిన విషయం విదితమే. సురానా గ్రూప్, సాయి సూర్య డెవలపర్లలో ఇడి అధికారులు చేసిన సోదాల్లో భాగంగా సికింద్రాబాద్ బోయిన్‌పల్లిలోని సురానా ఇండస్ట్రీస్ ఎండి నరేంద్ర సురానా ఇంట్లో భారీగా నగదు పట్టుబడింది. సురానా ఇండస్ట్రీస్ అనుబంధ కంపెనీ, సాయి సూర్య డెవలపర్స్ సంస్థ ఎండి సతీశ్ చంద్రగుప్త ఇంట్లో కూడా భారీగా నగదును సీజ్ చేశారు. సాయి సూర్య, సురానా కార్యాలయాల్లో పలు డాక్యుమెంట్స్ కూడా స్వాధీనం చేసుకున్నారు. కొన్ని రోజుల క్రితమే సాయి సూర్య డెవలపర్స్‌కు చెందిన సతీశ్‌ను సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం విదితమే. వట్టి నాగులపల్లిలో వెంచర్ పేరుతో డబ్బులు వసూలు చేసి సతీశ్ మోసం చేశారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సైబరాబాద్ పోలీస్ కేసు ఆధారంగా సాయి సూర్య డెవలపర్స్‌పై ఇడి విచారణ చేపట్టింది. సురానా సంస్థ పలు షెల్ కంపెనీలు ఏర్పాటు చేసి అక్రమ లావాదేవీలకు పాల్పడినట్లు ఇడి అధికారులు గుర్తించారు. సునారా గ్రూప్ మూడు బ్యాంకులకు రూ. 3,986 కోట్లు ఎగ్గొట్టింది. రుణాలు తిరిగి చెల్లించకపోవడంపై సిబిఐ మూడు కేసులు నమోదు చేసింది. సురానాకు అనుబంధంగా సాయిసూర్య డెవలపర్స్ పనిచేస్తోంది. 2021 ఫిబ్రవరిలో సురానా కంపెనీలో జరిగిన ఇడి సోదాల్లో రూ. 11 కోట్ల 62 లక్షల విలువైన బంగారం, నగదు సీజ్ చేశారు. సురానా గ్రూప్ అనుబంధ సంస్థలపై పిఎంఎల్ఎ కేసు కూడా నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా ఇడి అధికారులు దాడులు చేశారు.

# కశ్మీర్ ఉగ్రదాడి.. పధాని మోడీకి ట్రంప్ ఫోన్



**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం రాత్రి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఫోన్ చేసి, కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రధాని మోడీతో జరిగిన ఫోన్ కాల్‌లో ఈ దారుణమైన దాడికి పాల్పడిన వారిని న్యాయం ముందు నిలబెట్టడానికి అమెరికా అధ్యక్షుడు భారత్ కు పూర్తి మద్దతు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ లో.. "అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధానమంత్రికి ఫోన్ చేసి జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో అమాయకులు మరణించినందుకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. "ఉగ్రవాద దాడిని ట్రంప్ తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్, యునైటెడ్ స్టేట్స్ కలిసి ఉన్నాయి" అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పోస్ట్ చేశారు.

# హిరోషిమా అసెంబ్లీని సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి!



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని "తెలంగాణ రైజింగ్" బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రిఫెక్చర్‌ను సందర్శించింది. హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ హాల్ సందర్శనకు వెళ్లిన బృందానికి అసెంబ్లీ స్పీకర్ తకాషి నకమోటో, వారి శాసనసభ్యుల బృందం ఘనంగా స్వాగతించింది. ముఖ్యమంత్రి వెంట ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, అధికారులు జయేష్ రంజన్, వి. శేషాద్రి, అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి అసెంబ్లీని సందర్శించారు. శాసనసభ్యుల సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'హిరోషిమాకు రావటం గౌరవంగా ఉంది. హిరోషిమా అంటే ఆశ. ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే ఏదైనా సాధ్యమని ప్రపంచానికి నిరూపించిన నగరం. హిరోషిమా మాదిరిగానే ప్రజలు ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ. దూరదృష్టితో విజయం సాధించిన రాష్ట్రం' అని అన్నారు.


# పర్యాటకులపై ఉగ్రపంజా...

**దశ్రీనగర్ :** దక్షిణ కాశ్మీర్‌లోని ప్రధాన పర్యాటక కేంద్రం పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు మంగళవారం విరుచుకుపడి 27 మందిని హతమార్చిన ట్లు, , కనీసం 20 మంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. మొదట్లో మృతుల సంఖ్య ముగ్గురిగానే భావించినప్పటికీ ఆ తర్వాత ఈ సంఖ్య భారీగా పెరిగింది. మృతుల సంఖ్యను ఇంకా నిర్ధారించుకుంటున్నట్లు జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తెలిపారు.'ఇటీవలి సంవత్సరాల్లో మనం చూసిన దాని కన్నా దాడి మరింత పెద్దదే' అని ఆయన 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. మంగళవారం మధ్యా హ్నం సుమారు 3 గంటటకు ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొండ ది గివచ్చి టూరిస్టులపై కాల్పులు ప్రారంభించారు. సుదీర్ఘ హరిత మైదా నం కారణంగా 'మినీ స్విట్జర్లాండ్'గా తరచూ అభివర్ణిస్తుండే ఆ ప్రదేశాన్ని టూరిస్టులు పెద్ద సంఖ్యలో సందర్శిస్తుంటారు. మృతుల్లో ఇద్దరు, ముగ్గురు విదేశీపర్యాటకులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. కర్నాటకలోని శివమొగ్గకుచెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి కూడా మృతుల్లో ఉన్నారు. తన కళ్ల ముందే తన భర్తను కాల్చి చంపినట్లు ఆయన భార్య విలపిస్తూ తెలిపింది. కాగా ఉగ్రవాదులు పర్యాటకులను పట్టుకుని ఎవరు ముస్లింలో, ఎవరు కాదో తెలుసుకుని మరీ ఎంపిక చేసి హతమార్చినట్లు చెబుతున్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ తన కుటుంబంతో భారత్‌లో నాలుగు రోజుల పర్యటనలో ఉన్న సమయంలో ఈ ఉగ్ర దాడి చోటు చేసుకుంది. వాన్స్ మంగళవారం రాజస్థాన్‌లో ఉన్నారు. దాడి ప్రదేశానికి సంబంధించినదిగా భావిస్తున్న ఒక వీడియోలో పలువురు రక్తమోడుతూ, అచేతనంగా నేలపై పడి ఉండడం కనిపించింది. మహిళా టూరిస్టులు విలపిస్తూ, తమ సన్నిహితుల కోసం వెతుకుతుండడం కనిపించింది. 'నేను చాలా షాక్ తిన్నాను. మన సందర్శకులపై ఈ దాడి ఘోరాతిఘోరం. ఈ దాడికి పాల్పడినవారు పశువులు, మానవత్వం లేనివారు, ఖండనార్హులు.



మంగళవారం మధ్యా హ్నం సుమారు 3 గంటటకు ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొండ ది గివచ్చి టూరిస్టులపై కాల్పులు ప్రారంభించారు. సుదీర్ఘ హరిత మైదా నం కారణంగా 'మినీ స్విట్జర్లాండ్'గా తరచూ అభివర్ణిస్తుండే ఆ ప్రదేశాన్ని టూరిస్టులు పెద్ద సంఖ్యలో సందర్శిస్తుంటారు. మృతుల్లో ఇద్దరు, ముగ్గురు విదేశీపర్యాటకులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. కర్నాటకలోని శివమొగ్గకుచెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి కూడా మృతుల్లో ఉన్నారు. తన కళ్ల ముందే తన భర్తను కాల్చి చంపినట్లు ఆయన భార్య విలపిస్తూ తెలిపింది.

# గగనతలంలో ఎస్కార్ట్



జెడ్డా: సౌదీ అరేబియా యువరాజు మొ హమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు భారత ప్రధాని మోడీ తన రెండు రోజుల పర్యటన నిమిత్తం జెడ్డాకు మంగళవారం అరుదెంచారు. సౌదీ అరేబియాకు మోడీ వెళ్లడం ఇది మూడోసారి కాగా, చారిత్రక కోస్తా పట్టణమైన జెడ్డాకు వెళ్లడం ఇదే మొదటిసారి. జెడ్డాలో దిగగానే మోడీ కొన్ని ఫోటోలు ఎక్స్‌పోస్టులో విడుదల చేశారు. "ఈ సందర్శన భారత్, సౌదీ అ రేబియా దేశాల మధ్య స్నేహాన్ని మరీ బలోపేతం చేస్తుంది. ఈరోజు, రేపు వివిధ కార్యక్రమాల్లో పా ల్గొనడం ఆసక్తి కలిగిస్తుంది " అని ఎక్స్‌పోస్టులో పేర్కొన్నారు. 2019 లో మోడీ సౌదీ అరేబియాలో పర్యటించినప్పుడు ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం అయ్యాయి. ఇప్పుడు మళ్లీ సౌదీ అరేబియా యువరాజుతో ఉభయ దేశాల వ్యూహాత్మక భాగస్వామ్య సమావేశంలో పాల్గొనబోతున్నారు. మో డీ ప్రయాణించిన విమానం సౌదీ అరేబియా గగనతలం లోకి ప్రవేశించగానే, రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్15 విమానాలు దానిని అనుసరించి సగౌరవంగా స్వాగతించడం విశేషం. రెండు దేశాల మధ్య పటిష్టమైన రక్షణ సహకారా న్ని ఇది ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా మోడీ సౌదీ యువరాజు తన సోదరునిగా ప్రశంసించారు. మోడీ ఈ పర్యటనలో ఉభయ దేశాల మ ధ్య కనీసం ఆరు ఒప్పందాలపై సంతకం చేయనున్నారు. హాజ్ యాత్రకు సంబంధించి భారత యా త్రికుల కోటాపైన కూడా మోడీ సౌదీ యువరాజుతో చర్చించనున్నారు. అంతరిక్ష పరిశోధన, ఇంధనం, ఆరోగ్యం, సైన్స్, సైన్సులో పరిశోధన, సాంస్కృతిక రంగం, అత్యంత ఆధునిక సాంకేతికత తదితర అంశాలపై ఉభయ దేశాల మధ్య ఒప్పందాలు కుదరనున్నాయి.

తెలంగాణ షాన్

## సంపాదకీయం

## రవివర్మ చిత్రాలకు ప్రేరణ అంజనీబాయి మాల్పేకర్

"రవివర్మకే అందని ఒకేఒక అందానివో" "రవి చూడని పాడని నవ్య నాదానివో" అంటూ "రావణుడే రాముడైతే" చిత్రం (1980)కోసం, వేటూరి సుందర రామమూర్తి కలం నుండి జాలువారి, బాలు – జానకి గళాల నుండి అలవోకగా, సుమధురంగా గానం చేయబడిన పాట, సంగీత ప్రియులకు సుపరిచితమే. చిత్రకళకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు తెచ్చిన చిత్రకారుడు రాజా రవివర్మ. హైందవ సంస్కృతిలో అంతర్భాగమైన రామాయణ, మహాభారత ఆది పురాణాలలో ఘట్టాలను, చిత్రాలుగా మలిచి, గుర్తింపు పొందారు రాజా రవివర్మ. ఆయన తన చిత్రాలను, దక్షిణ భారత స్త్రీల లాగా ఊహించి, అందంగా చిత్రించే వాడు. ముఖ్యంగా మహా భారతంలోని నల దమయంతుల, శకుంతల దుష్యంతుల కథలలోని ఘట్టాలను, చిత్రాలుగా చిత్రించి ఎంతో పేరు సంపాదించారు. భారతీయుల ఊహలలో, తమ పురాణాలలో ఉన్న పాత్రలు రవివర్మ రూప కల్పన చేసిన చిత్రాల్లాగా మారిపోయాయి అంటే అతిశయోక్తి లేదు. రవివర్మ చిత్రాలకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులున్నారు. మరి ఆయన చిత్రాల్లో కనిపించే ముగ్ధమనోహర సౌందర్యవతి నిజంగానే ఈ భూమి మీద ఉందా లేదా ఊహా సుందరియా అన్న అనుమానం చాలామందికి వస్తుంది. అయితే అంజనీ బాయి మాల్పేకర్ రవివర్మ చిత్రాలకు నమూన అని అంటారు. సంగీత కళాకారిణిగానే ఎక్కువ మందికి తెలిసిన ఆమె... రవివర్మ కుంచెతో ప్రాణం పోసుకున్న లేడీ ఇన్ ది మూన్లైట్", "లేడీ ప్లేయింగ్ స్వర్బాట్", "మోహిని" ,"ది హార్ట్‌బ్రోకెన్" తదితర చిత్రాలకు ప్రేరణ అని అతి తక్కువ మందికి తెలుసు. పండిత్ అంజనీబాయి మాల్పేకర్ (22 ఏప్రిల్ 1883 – 7 ఆగస్టు 1974) ప్రముఖ భారతీయ సంప్రదాయ సంగీత గాత్ర కళాకారిణి. హిందూస్థానీ సంగీతంలో భెండి బజార్ గరానా శైలిలో ఆమె ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. ఆమె ప్రముఖ సంగీత విధ్యాంసుడు ఉస్తాద్ నజీర్ ఖాన్ శిష్యురాలు. గోవాలోని మాల్పేలో 22 ఏప్రిల్ 1883లో కొంకణి భాష మాట్లాడే గోవా సంగీత కారుల కుటుంబంలో అంజనీ జన్మించారు. ఆమె తాత గుజాబాయి, తల్లి నబుబాయిలు సంగీత ప్రపంచంలో చాలా ప్రసిద్ధి చెందిన వారు. తన 8వ ఏట ఉస్తాద్ నజీర్ ఖాన్ వద్ద భెండి బజార్ గరానా శైలిలో సంగీత శిక్షణ తీసుకున్నారు. గురువుతో పాటు ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ అందుకున్న మొదటి మహిళగా ఆమె పేరు నమోదు చేసుకున్నారు. ఎనిమిదేండ్ల పాటు కఠోన సంగీత సాధన చేసిన ఆమె 1899లో తన 16వ ఏట ముంబైలో మొదటిసారి కచేరి చేశారు. ఆ సమయంలో మహిళలు ప్రదర్శనలు ఇచ్చేవారు కాదు. కానీ అంజనీ మాత్రం తన కచేరీల ద్వారా ఎంతో గౌరవం పొందారు. 1920 వరకు ఆమె సంగీత కెరీర్ చాలా బాగా సాగింది. అయితే ఆమె గురువు చనిపోవడంతో ప్రజా ప్రదర్శనలకు దూరమైనారు. అందమైన ఆమె రూపం కూడా ప్రదర్శనలకు దూరం కావడానికి ఒక కారణం. కచేరిలో కొందరు ప్రేక్షకుల నుంచి వచ్చే వేధింపులు ఆమెను బాధించేవి. దాంతో ఆమె కచేరిలు ఆపేసి 1923 నుంచి పూర్తిగా సంగీత శిక్షణకే సమయం కేటాయించేవారు. ఆమె వద్ద సంగీతం నేర్చుకున్న కుమార్ గాంధర్వ, కిషోర్ అమోంకర్ ప్రసిద్ధ సంగీత కళాకారుడిగా పేరు తెచ్చుకున్నారు. అద్భుతమైన గాత్రంతో పాటు అపూర్వమైన అందం ఆమె సొంతం. ప్రముఖ చిత్రకారుడు ఎం.వి. ధురంధర్ ఆమె చిత్రాన్ని గీసినప్పుడు రవివర్మ చూసి అబ్బురపడ్డారట. తమ చిత్రాల ర్పూప కల్పనకు ఆమెను ప్రేరణగా తీసుకున్నారు. "లేడీ ఇన్ ది మూన్లైట్", "లేడీ ప్లేయింగ్ స్వర్బాట్", "మోహిని", "ది హార్ట్‌బ్రోకెన్" తదితర చిత్రాలకు అంజనీ ప్రేరణగా నిలిచారు. 1958లో, కేంద్ర సంగీత నాటక అకాడమీ వారు ఇచ్చే సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ అందుకొన్న మొట్ట మొదటి మహిళగా నిలిచింది అంజనీబాయి. చిత్రకళకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు తెచ్చిన చిత్రకారుడు రాజా రవివర్మ. హైందవ సంస్కృతిలో అంతర్భాగమైన రామాయణ, మహాభారత ఆది పురాణాలలో ఘట్టాలను, చిత్రాలుగా మలిచి, గుర్తింపు పొందారు రాజా రవివర్మ. ఆయన తన చిత్రాలను, దక్షిణ భారత స్త్రీల లాగా ఊహించి, అందంగా చిత్రించే వాడు. ముఖ్యంగా మహా భారతంలోని నల దమయంతుల, శకుంతల దుష్యంతుల కథలలోని ఘట్టాలను, చిత్రాలుగా చిత్రించి ఎంతో పేరు సంపాదించారు. భారతీయుల ఊహలలో, తమ పురాణాలలో ఉన్న పాత్రలు రవివర్మ రూప కల్పన చేసిన చిత్రాల్లాగా మారిపోయాయి అంటే అతిశయోక్తి లేదు. రవివర్మ చిత్రాలకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులున్నారు. మరి ఆయన చిత్రాల్లో కనిపించే ముగ్ధమనోహర సౌందర్యవతి నిజంగానే ఈ భూమి మీద ఉందా లేదా ఊహా సుందరియా అన్న అనుమానం చాలామందికి వస్తుంది. అయితే అంజనీ బాయి మాల్పేకర్ రవివర్మ చిత్రాలకు నమూన అని అంటారు. భారతీయుల ఊహలలో, తమ పురాణాలలో ఉన్న పాత్రలు రవివర్మ రూప కల్పన చేసిన చిత్రాల్లాగా మారిపోయాయి అంటే అతిశయోక్తి లేదు. రవివర్మ చిత్రాలకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులున్నారు. మరి ఆయన చిత్రాల్లో కనిపించే ముగ్ధమనోహర సౌందర్యవతి నిజంగానే ఈ భూమి మీద ఉందా లేదా ఊహా సుందరియా అన్న అనుమానం చాలామందికి వస్తుంది. అయితే అంజనీ బాయి మాల్పేకర్ రవివర్మ చిత్రాలకు నమూన అని అంటారు.సంగీత కళాకారిణిగానే ఎక్కువ మందికి తెలిసిన ఆమె... రవివర్మ కుంచెతో ప్రాణం పోసుకున్న లేడీ ఇన్ ది మూన్లైట్", "లేడీ ప్లేయింగ్ స్వర్బాట్", "మోహిని" ,"ది హార్ట్‌బ్రోకెన్" తదితర చిత్రాలకు ప్రేరణ అని అతి తక్కువ మందికి తెలుసు. పండిత్ అంజనీబాయి మాల్పేకర్ (22 ఏప్రిల్ 1883 – 7 ఆగస్టు 1974) ప్రముఖ భారతీయ సంప్రదాయ సంగీత గాత్ర కళాకారిణి. హిందూస్థానీ సంగీతంలో భెండి బజార్ గరానా శైలిలో ఆమె ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. ఆమె ప్రముఖ సంగీత విధ్యాంసుడు ఉస్తాద్ నజీర్ ఖాన్ శిష్యురాలు.

# రాష్ట్రస్థాయిలో రెండు ప్రథమ ర్యాంకులు సాధించిన భాగ్యరథి జూనియర్ కళాశాల విద్యార్థులు






**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 22 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమినీ నాగరాజు గౌడ్:** హైదరాబాద్ చింతల్ భాగ్యరథి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇటీవలి ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను చాటారు. వివిధ గ్రూపులలో పలు రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకులు సాధించడమే కాకుండా, అత్యుత్తమ మార్కులతో కళాశాల గౌరవాన్ని పెంచారు. సీనియర్ బైపీసీ గ్రూపులో చదువుతున్న ఆఫ్షన్ జేబీన్ 996/1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించింది. ఎంపీసీ గ్రూపులో ఎల్.రవీన 990/1000 మార్కులతో, సీఈసీ గ్రూపులో షాహిమా 983/1000 మార్కులతో, ఎంఈసీ గ్రూపులో బి.నందిని కూడా 983/1000 మార్కులతో రాష్ట్రస్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించారు. జూనియర్ ఇంటర్మీడియట్ లోనూ సానియా బేగం (ఎంఈసీ గ్రూపు) 495/500 మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. బైపీసీ గ్రూపులో ఎండి.అవేజ్ 435/440 మార్కులు, ఎంపీసీ గ్రూపులో ఎల్.అంజలి 463/470 మార్కులు, సీఈసీ గ్రూపులో ఎస్.అనూష 480/500 మార్కులు సాధించి కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన విద్యార్థులకు ద్వితీయ సంవత్సరానికి పూర్తి ట్యూషన్ ఫీజును మాఫీ చేస్తున్నాం. భాగ్యరథి కళాశాల తక్కువ ఫీజుతో అత్యున్నత ఫలితాలు అందించడంలో ముందుంది. ఈ ఏడాది రెండు రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకులు సాధించడం గర్వకారణం," అని తెలిపారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు సిహెచ్.గోవిందరెడ్డి, కె.రామకృష్ణ, జి.రమేష్ బాబు, నల్ల జై శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

# "ఛలో వరంగల్" బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుక వాల్ పోస్టర్ ఆవిష్కరించిన కేటీఆర్







**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 22 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజు గౌడ్:** నగరంలోని నంది హిల్స్ లోని కేటీఆర్ నివాస కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆధ్వర్యంలో రూపొందించబడిన "ఛలో వరంగల్" బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకల వాల్ పోస్టర్ ను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు కుత్బుల్లాపూర్ నుంచి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుగారు, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరుగని పోరాటం

## (ప్రభుత్వ భూమి రక్షణ విషయం పై జిల్లా కోర్టులో జూన్ 10 వ తేదీ కి వాయిదా.)




**కాప్రా ఏప్రిల్ 22:** కాప్రా మండల పరిధిలోని సర్వే నెంబర్ 199/1 ప్రభుత్వ భూమి స్టేడియం కోసం కేటాయించిన భూమి ఇందులో అంతర్భాగ శ్మశాన వాటిక స్థలం విషయంలో భాగంగా కోర్టు లో AS 45/2023 కేసు విషయంలో వాయిదాల పర్వం కొనసాగుతున్నది. ఈ రోజు జిల్లా కోర్టులో విచారణ లో భాగంగా ప్రభుత్వ రెవెన్యూ జి.పి తేదీ 01/04/2025 నాడే లోయర్ కోర్ట్ రికార్డుతో పాటు రిటర్న్ ఆర్గ్యుమెంట్స్ కాఫీ కోర్టుకు సమర్పించినప్పటికీ గౌరవ జడ్జి పిటిషన్ దారు నుండి ఆర్గ్యుమెంట్స్ వినేందుకు ఈ రోజు విచారణ జరపగా పిటిషన్ దారు తరుపు అడ్వకేట్ కోర్టుకు హాజరుకాకపోవడంతో జడ్జి గారు కేసుని తేదీ 10/06/2025 కి వాయిదా వేయడం జరిగింది. వాయిదా తేది 6వ, నెలకు (లాంగ్ డేట్) పడడానికి గల కారణం మధ్య లో సమ్మర్ హాలిడేస్ ఉండటం అని భావించవచ్చు ఏది ఏమైనా. అప్పటివరకు ఇట్టి కేసులో స్టేటస్కో కొనసాగుతుంది. ప్రభుత్వ భూమి రక్షణలో భాగంగా నా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. తాడూరి గగన్ కుమార్, కన్వీనర్, జమ్మిగడ్డ స్మశాన వాటిక పరిరక్షణ కమిటీ.

# రజోత్సవ వేడుకలను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 22 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమినీ నాగరాజు గౌడ్** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 132 – జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సమావేశమై ఈనెల 27వ తేదీన వరంగల్ లో నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న వివక్షతపై స్వరాష్ట్ర సాధన ద్వారానే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని భావించి కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని అనతి కాలంలోనే అన్ని రంగాలలో అగ్రపథాన నిలిపిన మహోన్నత శక్తి, మన నాయకులు కేసీఆర్ ని అన్నారు. ఇంతటి ఘనచరిత్ర కలిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతీ నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. రజతోత్సవ వేడుకలకు భారీ సంఖ్యలో బయల్దేరి వెళ్ళి మన ఐకమత్యాన్ని, క్రమశిక్షణను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామీ వారి బ్రహ్మోత్సవాలు



**కాప్రా ఏప్రిల్ 22:** కాప్రా శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ నూతన ధర్మకర్తల పర్యవేక్షణ లోఘనంగా నిర్వహించబడుతున్నాయి. ఉదయం స్వామీ వారికీ సుప్రభాత సేవ, వేదపారాయణం, శ్రీ లక్ష్మీ సుదర్శన హోవనం అనంతరం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వార్ల కళ్యానోత్సవం కాప్రా నాయకులు, ప్రజలు, భక్తుల సమక్షంలో కన్నుల పండువగా జరిగినది. ఆలయ నూతన ధర్మకర్తలు, ఈవో కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చారణలతో ఘనంగా నిర్వహించడం జరిగినది. అనంతరం అన్న ప్రసాదవితరణ జరిగినది. ఈ వేడుకలో కాప్రా మండల తహసీల్దార్ శ్రీమతి పి సుచరిత , కాప్రా డివిజన్ కార్పొరేటర్ శ్రీ స్వర్ణరాజ్ శివమణి , మాజీ కార్పొరేటర్ శ్రీ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొబ్బనూరి నాగశేషు, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ , ఏ ఎస్ రావ్ నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ , సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంనూతన ధర్మకర్తల మండలి సభ్యులు పడమటి మల్లారెడ్డి , పి బాబురావు , జి సత్యనారాయణ, నరేందర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, పి వినోద్ కుమార్ గార్లు ఆలయ క్లర్క్ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, టి శ్రీ హరి, నాగరాజు,శివకుమార్, ప్రదీప్, అలీ, ముస్తఫా, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఆకుల సంతోష్, మనోజ్, అజీజ్, కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి అరుణ్ కిరణ్, డి అజయ్, విజయ్,అభి, గౌతమ్, వినయ్, తదితరులు స్థానిక పెద్దలు నాయకులు అంజయ్య గౌడ్, కే కుమార్, ఎన్ మహేష్, జి సత్యనారాయణ, జి సత్తయ్య,దశరథ్, ఎన్ కుమార్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# ట్రంప్ ఎఫెక్ట్... అమెరికాలో ఉద్యోగాలు ఫట్...



**న్యూయార్క్ :** ఎవరు తవ్వుకున్న గోతిలో వారు పడతారు అనేది ఓ సామెత. కానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌చేపట్టిన చర్యలు చూస్తుంటే.. ఈ సామెత ఆ దేశానికి సరిగ్గా సరిపోయేలా ఉంది. ప్రపంచంలో అమెరికాను నంబర్ వన్‌గా నిలపాలనే ప్రయత్నంలో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ఆ దేశంలోని ప్రజలు, ఉద్యోగులు, కంపెనీలకే ముప్పుగా మారుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాలు ప్రపంచ వాణిజ్య వ్యవస్థను కుదిపేస్తున్నాయి. ఆటోమోటివ్, భారీ వాహన తయారీ రంగాలను అనిశ్చితిలోకి నెట్టాయి. ఈ నేపథ్యంలో, స్వీడన్‌కు చెందిన ప్రముఖ వాహన తయారీ సంస్థ వోల్వో గ్రూప్ అమెరికాలోని తన మూడు కర్మాగారాల్లో 550 నుంచి 800 ఉద్యోగాలను తొలగించాలని నిర్ణయించింది. మార్కెట్ అనిశ్చితి, ట్రక్కుల డిమాండ్ తగ్గుదల, మరియు సుంకాల వల్ల పెరిగిన ఉత్పత్తి ఖర్చులు ఈ నిర్ణయానికి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. వోల్వో గ్రూప్ ఈ ఉద్యోగ కోతలు అమెరికాలోని మూడు కీలక కర్మాగారాలను ప్రభావితం చేయనున్నాయి. పెన్సిల్వేనియా, మకుంగీ: మాక్ ట్రక్స్ ప్లాంట్‌లో ఉద్యోగులు. వర్జీనియా, డబ్లిన్: వోల్వో సంస్థ యొక్క తయారీ యూనిట్. మేరీల్యాండ్, హేగర్స్?టన్: వోల్వో యొక్క మరో తయారీ సైట్. ఈ కర్మాగారాలు భారీ?డ్యూటీ ట్రక్కులు మరియు సంబంధిత ఆటోమోటివ్ ఉత్పత్తుల తయారీలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే, సుంకాల వల్ల పెరిగిన ముడి పదార్థాల ధరలు మరియు తగ్గిన ఫ్రైట్ డిమాండ్ ఈ యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ట్రంప్ పరిపాలన విధించిన సుంకాలు ప్రపంచ సరఫరా గొలుసులను అస్తవ్యస్తం చేశాయి. ఉక్కు, అల్యూమినియం వంటి ముడి పదార్థాలపై అధిక సుంకాలు వోల్వో వంటి సంస్థలకు తయారీ ఖర్చులను పెంచాయి. అదనంగా, సరుకు రవాణా రంగంలో డిమాండ్ తగ్గడం, ఆర్థిక అనిశ్చితి, సంభావ్య నియంత్రణ మార్పులు కంపెనీలను కఠిన నిర్ణయాలు తీసుకునేలా ఒత్తిడి చేస్తున్నాయి. వోల్వో గ్రూప్ ప్రతినిధి ఒకరు, 'ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఉత్పత్తిని సర్దుబాటు చేయడం, దీర్ఘకాల పోటీతత్వాన్ని కాపాడుకోవడం కోసం ఈ చర్యలు అవసరం' అని వెల్లడించారు. అమెరికా ట్రక్కింగ్ పరిశ్రమఇటీవలి సంవత్సరాల్లో గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ఫ్రైట్ రేట్లలో అస్థిరత, డిమాండ్ తగ్గుదల, సుంకాలతో పెరిగిన ఖర్చులు ఈ రంగంలోని సంస్థలను ఒత్తిడిలోకి నెట్టాయి. వోల్వో వంటి కంపెనీలు, ఉత్తర అమెరికాలో సుమారు 20 వేల మంది కార్మికులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. కానీ మార్కెట్ బలహీనత వల్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిశ్రమ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ సుంకాలు దీర్ఘకాలంలో ఆటోమోటివ్ రంగంలో ఆవిష్కరణలను, పెట్టుబడులను కూడా ప్రభావితం చేయవచ్చు. వోల్వో గ్రూప్ ఉద్యోగ కోతలకు సంబంధించిన పూర్తి వివరాలను ఇంకా వెల్లడించనప్పటికీ, ప్రభావిత కార్మికులకు సెవరెన్స్ ప్యాకేజీలు, ఇతర ఆర్థిక సహాయం అందించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. కంపెనీ ఈ కఠిన నిర్ణయాన్ని కార్మికులపై ప్రభావాన్ని తగ్గించే విధంగా అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని తెలుస్తోంది. అయినప్పటికీ, ఈ తొలగింపులు స్థానిక ఆర్థిక వ్యవస్థలపై, ముఖ్యంగా పెన్సిల్వేనియా, వర్జీనియా, మరియు మేరీల్యాండ్‌లోని సమాజాలపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ట్రంప్ సుంకాలు కేవలం వోల్వో గ్రూప్‌ను మాత్రమే కాకుండా, ఇతర అంతర్జాతీయ సంస్థలను కూడా ఒత్తిడిలోకి నెట్టాయి. ఈ సుంకాలు ప్రపంచ వాణిజ్యంలో అస్థిరతను పెంచడంతో పాటు, సరఫరా గొలుసులను దెబ్బతీశాయి. ఈ పరిస్థితి కొనసాగితే, ఇతర తయారీ సంస్థలు కూడా ఉత్పత్తి తగ్గింపు లేదా ఉద్యోగ కోతల వంటి చర్యలకు పాల్పడవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు

# ఓల్డ్ సిటీలో మెట్రో విస్తరణకు 1100 ప్రైవేట్ ఆస్తులు



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో మెట్రో రైలు పట్టాలెక్కిన నాటి నుంచి నగరంలో ట్రాఫిక్ రూపురేఖలే మారిపోయాయి. మెట్రో నడిచే మార్గాల్లో అభివృద్ధి సైతం అంతే వేగంగా పెరిగిపోయింది. రియల్ ఎస్టేట్ ప్రభావం సైతం ఊహించని స్థాయికి చేరింది. వ్యాపార, వాణిజ్య సముదాయాలు, పెరిగిన ఉపాధి అవకాశాలు.. ఇలా ఒక్కమాటలో చెప్పాలంటే మెట్రో ఏర్పాటుకు ముందు హైదరాబాద్, ఏర్పాటు తరువాత హైదరాబాద్ అనేంతలా నగరంలో ఊహించని మార్పులు చకచకా జరిగిపోయాయి. ఫేజ్ వన్‌లో నగరంలోని ప్రధాన మార్గాలను కలుపుతూ మెట్రో స్టేషన్ల నిర్మాణం జరిగింది. దాదాపు ట్రాఫిక్ సమస్య విపరీతంగా ఉండే ప్రాంతాల్లో మెట్రో ఏర్పాటుతో ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు చాలావరకూ తగ్గాయి. అయితే నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ ఏరియా మీదుగా మాత్రం మెట్రో ఏర్పాటు జరగలేదు. రాజకీయ, ఆర్థిక కారణాలతో మెట్రోకు ఇన్నాళ్లు మోక్షం కలగలేదు. తాజాగా మెట్రో ఏర్పాటుకు మోక్షం లభించడంతో ఓల్డ్ సిటీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ మెట్రో నిర్మాణం మొదటి దశలోనే ఓల్డ్ సిటీ మీదుగా లేన్ వేసేందుకు సన్నాహాలు జరిగాయి. అప్పట్లో ఎంజీబిఎస్ నుంచి ఫలక్‌నూమా వరకూ 7.5 కిలోమీటర్ల మేర మెట్రోరైలు మార్గాన్ని నిర్మించేందుకు ఏర్పాట్లు జరిగాయి. కానీ కొన్ని రాజకీయ పరిణామాలు, ప్రభుత్వంపై ఒత్తిడితో ఓల్డ్ సిటీ మెట్రోకు మోక్షం లభించలేదు. రేవంత్ రెడ్డి సర్కారు అధికారం చేపట్టిన తరువాత తాజాగా ఓల్డ్‌సిటీలో మెట్రోనిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. రూట్‌లో స్వల్ప మార్పులు చేసిన రేవంత్ రెడ్డి సర్కార్.. ఫైనల్‌గా ఎంజీబిఎస్ నుంచి చంద్రాయణగుట్ట వరకూ 7.5 కిలోమీటర్ల మార్గంలో నాయా మెట్రో నిర్మాణానికి చకచక చర్యలు తీసుకుంటోంది. ఈ మార్గంలో మెట్రో నిర్మాణం వల్ల ప్రభావితమయ్యే 1100పైగా ప్రైవేటు ఆస్తులను ఇప్పటికే అధికారులు గుర్తించారు. వీటిలో 205 ఆస్తులకు నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. మెట్రో ఏర్పాటుతో భూములు, ఆస్తులు కోల్పోతున్న, నిర్మాణాలు పాక్షికంగా ధ్వంసమవుతున్న కుటుంబాలను గుర్తించి వారికి 212కోట్ల రూపాయలు చెల్లించారు. మెట్రో నిర్మాణానికి ముందు ఓల్డ్ సిటిలో రోడ్లు విస్తరించే పనిలో పడింది ప్రభుత్వం. ఇందులో భాగంగా విద్యుత్ లైన్లు, టెలిఫోన్ కేబుళ్లను తొలగించి లైన్ క్లియర్ చేస్తున్నారు. మెట్రో అధికారులతోపాటు పోలీస్, రెవెన్యూ సిబ్బంది సమక్షంలో పనులు వేగంగా సాగుతున్నాయి. విస్తరణ పూర్తైన వెంటనే కేంద్రం అనుమతి తీసుకుని మెట్రో నిర్మాణ పనులు మరింత వేగవంతం చేస్తారు. ఓల్డ్‌సిటీలో మైనార్టీ, హిందూ మతాలు సెంటిమెంట్‌కు ముడిపడిన ప్రార్థనాస్థలాలు, ఆస్తులు కీలకంగా మారాయి. చారిత్రాత్మక కట్టడాలకు మతపరమైన స్థలాలకు ఇబ్బందిలేకుండా విస్తరణ పనులు చేయడమనేది మెట్రో? సిబ్బందికి పెను సవాలుగా మారింది. విస్తరణలో భాగంగా అడ్డుగా ఉన్న నిర్మాణాలు తొలిగించడంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే మెట్రో సిబ్బందికి ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. మెట్రో మార్గం విస్తరణలో భాగంగా 1100 ఆస్తులను తొలిగించాల్సి ఉంది. వీటిలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అధికారులకు సహకరించే వాళ్లు చాలా తక్కువ మంది ఉన్నారు. మిగతావారిని ఒప్పించి ,రోడ్ల విస్తరణ చేయడం ప్రభుత్వానికి ఎదురయ్యే మరో ఛాలెంజ్. ఇవన్నీ సమస్యాత్మక ప్రాంతాలు కావడం మరో సమస్య. అందుకే ఆచితూచి అడుగులు వేయాల్సి వస్తోంది. స్వచ్ఛంధంగా ఆస్తులను మెట్రో నిర్మాణానికి ఇచ్చేందుకు ముందుకు రావాలంటూ ప్రభుత్వం స్థానికులను కోరుతోంది. అవగాహన కల్పిస్తోంది. ఇలా భూసేకరణ సవాళ్లు అధిగమించి, మెట్రో రైలును ఓల్డ్ సిటీలో పట్టాలెక్కించడమే ఇప్పుడు అధికారుల ముందు ఉన్న బిగ్ ఛాలెంజ్. మెట్రో నిర్మాణానికి భూసేకరణ అడ్డంకులు తొలగి, సాధ్యమైనంత వేగంగా మెట్రో నిర్మాణం పూర్తైతే ఓల్డ్ సిటీ రూపురేఖలు మారిపోతాయి. ఆర్థిక అభివృద్ధితోపాటు రియల్ ఎస్టేట్ పీక్స్‌కు చేరుకుంటుంది. కొత్తగా నిర్మించబోతున్న ఎంజీబిఎస్ టూ చంద్రయాణగుట్ట మెట్రో మార్గంలో మొత్తం నాలుగు మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయబోతున్నారు. ఎంజీబీఎస్ నుంచి మొదలైన మెట్రో రైలు సాలర్జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, ఫలక్ నూమా స్టేషన్ల మీదుగా చంద్రాయణగుట్ట చేరుకుంటుంది. మెట్రో అందుబాటులోకి వస్తే ఓల్డ్ సిటీవాసులకు చుక్కలు చూపిస్తున్న ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టినట్లే. పర్యాటకుల తాకిడి పెరిగి టూరిజం మరింతగా అభివృద్ధి చెందుతుంది.

# మంచినీటి ఎద్దడి తట్టుకొనేందుకు తీవ్ర కసరత్తు

**హైదరాబాద్ :**
హైదరాబాద్ నగరంలో వేసవి కష్టాలు మొదలవుతున్నాయి. మోటార్లతో నల్లా నీటిని తీసుకుంటే జరిమానాలు విధిస్తామని ఇప్పటికే హైదరాబాద్ వాటర్ బోర్డు ప్రకటించింది. కొన్నిచోట్ల భూగర్భ జలాలు తగ్గుతున్నాయి. అలాంటి సమయంలో స్థోమత ఉన్న వాళ్లు వాటర్ ట్యాంకర్లు తెప్పించుకుంటున్నారు. నగరంలో ఇంటింటికీ నీరివ్వడంతో పాటూ, ట్యాంకర్లు కూడా పంపుతోంది హైదరాబాద్ మెట్రోపాలిటిన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు. అంతా ఓకే కానీ, వారికి ఆ నీరు ఎక్కడ నుంచి వస్తుంది? భూగర్భంలో నుంచి అయితే భూ యజమానులు ఇప్పటికే తోడి వాడుకుంటున్నారు, అమ్ముకుంటున్నారు. మరి ఇన్ని లక్షల, కోట్ల లీటర్ల నీటిని హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బి ఎక్కడి నుంచి తెస్తోంది? హైదరాబాద్ నగరానికి ప్రధానంగా నీరు అందించేది కృష్ణా నదే. హైదరాబాద్ నగరం కృష్ణా బేసిన్‌లోనే ఉంది. ప్రస్తుతం ఈ నగరానికి వచ్చే నీటిలో సగం వరకూ ఆ నది నుంచే వస్తున్నాయి. ఆ తరువాత స్థానంలో గోదావరి ఉంటుంది. ప్రస్తుతం హైదరాబాద్ నగరానికి నీరు ఎలా వస్తుందో ఈ పట్టిక చూస్తే అర్థమవుతుంది. ఒకప్పుడు హైదరాబాద్ నగరంలో నీటి కోసం ఎక్కువగా జంట జలాశయాలపైనా, తరువాత మంజీరపైనా ఆధారపడే వారు. క్రమంగా ఒక్కో నీటి వనరూ పెరుగుతూ వచ్చింది. స్వాతంత్ర్యానికి ముందే నిజాం కాలంలో నిర్మించిన జంట జలాశయాల నుంచి రోజుకు 40 మిలియన్ గాలన్లు తీసుకోగల సామర్థ్యం ప్రస్తుతం ఉంది. అయితే ప్రస్తుతానికి ఆ నీటిని వాడటం లేదు. తరువాత నిర్మించిన సింగనూరు నుంచి మాత్రం పూర్తి సామర్థ్యంలో నీరు వస్తోంది. అక్కడి నుంచి 75 మిలియన్ గాలన్లు, మంజీర నుంచి 45కి గానూ 30 మిలియన్ గాలన్ల నీరు తీసుకుంటున్నారు వాటర్ బోర్డు అధికారులు. ఇక అక్కంపల్లి నుంచి కృష్ణా నీరు, ఎల్లంపల్లి నుంచి గోదావరి నీరు వస్తూనే ఉంది. వీటిలో జంట జలాశయాల నీరు పూర్తిగా గ్రావిటీతో పారతాయి. సింగనూరు, మంజీర నీటికి కొంచెం గ్రావిటీ, కొంచెం పంపింగ్ అవసరం పడుతుంది. ఇక కృష్ణా, గోదావరి నీరు పూర్తిగా పంపింగ్ మీదనే ఆధారపడి ఉంటాయి. ఆయా మార్గాల్లో నీటిని హైదరాబాద్ శివార్లలోని వివిధ ట్రీట్‌మెంట్ ప్లాంట్లకు తీసుకువస్తారు. అక్కడ శుద్ధి చేసిన నీటిని నాలాలు (కుళాయిలు), ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తోంది వాటర్ బోర్డు. ఈ పద్ధతిలో హైదరాబాద్ నగరానికి రోజుకు దాదాపు 1,800 మిలియన్ లీటర్లు లేదా 63.57 మిలియన్ క్యూబిక్ అడుగుల నీరు సరఫరా చేస్తున్నారు. దాదాపు 13 లక్షల కనెక్షన్లకు ఈ నీరు అందిస్తోంది. 2025 మార్చి నాటికే కృష్ణా, గోదావరి నదులపై ఉన్న ప్రాజెక్టుల నీటి మట్టాలు తగ్గుముఖం పట్టాయి. కానీ పూర్తిగా అడుగంట



లేదు. ఆయా జలాశయాల పూర్తి సామర్థ్యం వరకూ నీరు తీసుకోవచ్చు. ప్రస్తుతం నాగార్జునసాగర్ నుంచి అత్యవసరంగా తోడటానికి కూడా సిద్ధంగా ఏర్పాట్లు చేసుకుంటోంది వాటర్ బోర్డు. సాగర్‌లో 510 అడుగుల దగ్గర కూడా నీరు తీసుకునే ఏర్పాటు ఉంది. ప్రస్తుతానికి హైదరాబాద్ నగరానికి భయంకరమైన తాగునీటి ఎద్దడి వచ్చే అవకాశమైతే కనిపించడం లేదు కానీ, భవిష్యత్తు అవసరాల కోసం గోదావరి నీటిని మరింత తెప్పించేలా ప్రణాళిక వేశాయి ప్రభుత్వాలు. అయితే ఈ విషయంలో బీఆర్ఎస్ వైఖరి కంటే కాస్త భిన్నంగా ఉంది కాంగ్రెస్ వైఖరి. గోదావరి నుంచి రెండో విడత నీరు తెచ్చేలా జీడీడబ్ల్యుఎస్ ఫేజ్ 2 ప్రారంభించడానికి 2024 ఆగస్టులో పాలనా అనుమతులు ఇచ్చింది ప్రభుత్వం. ముఖ్యంగా కాళేశ్వరంలో భాగమైన మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీల నీరు తీసుకునేలా ప్రణాళిక వేస్తున్నారు. ముందుగా మల్లన్న సాగర్‌కు వచ్చిన గోదావరి నీటిని, అక్కడి నుంచి ఘనపురం పంప్ హౌస్‌కి తెస్తారు. అక్కడ నుంచి జంట జలాశయాల్లోకి నీరు తేవాలని ప్రస్తుత ప్రభుత్వ ఆలోచన. ఇదే నీటిని తరలించడం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తలపెట్టిన కేశవరాన్ని రద్దు చేసి, ఆ స్థానంలో ఈ ప్రతిపాదన చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ ప్రారంభం అయింది. అది పూర్తయితే, మరో 25 ఏళ్లు హైదరాబాద్ నగర తాగునీటికి ఢోకా ఉండదని తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది. మరోవైపు పాతబడిన మంజీర పైపులైన్ కూడా పునరుద్ధరించే యోచనలో ఉంది రాష్ట్ర ప్రభుత్వం. నగరానికి మరీ బెంగళూరు తరహా నీటి కష్టాలు వచ్చే అవకాశం లేకపోయినా, నీటి వృథా చాలా ఎక్కువగా ఉందని ఆందోళన చెందుతున్నారు వాటర్ బోర్డు అధికారులు. మరోవైపు హైదరాబాద్ నగరంలో భూగర్భ జలాలు పెద్ద ఎత్తున పడిపోవడం వల్ల వాటర్ బోర్డుపై డిమాండ్ పెరుగుతోంది. ముఖ్యంగా భారీ నిర్మాణాలు అధికంగా నీరు వాడటం కూడా ఈ తగ్గుదలకు ఒక కారణంగా కనిపిస్తోంది.

# యదేచ్ఛగా గంజాయి...



**వరంగల్ :** అధిక ధరలకు విక్రయించి సొమ్ముచేసుకుంటున్న వ్యాపారులు రోగాల పాలవుతున్న యువత గుట్కా అమ్మకాలు రాష్ట్రంలో నిషేధం కానీ బహిరంగ మార్కెట్లో మాత్రం విచ్చలవిడిగా దొరుకుతున్నాయి. పట్టణా లనుంచి మొదలుకొని మారుమూల గ్రామా లలోని ఏ కిరాణా షాప్ దగ్గరికి వెళ్లిన గుట్కాలు అందుబాటులో ఉ ంటున్నాయి. నిషేధిత గుట్కా లపై ఎలాంటి చర్యలు లేకపోవడంతో గుట్కా విక్రయదారులు మూడు పువ్వులు అరు గుట్కాలుగా దందాను యదేచ్ఛగా నడుపుతున్నారు. ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లు దందా వనపర్తి, గద్వాల జిల్లాలో జోరుగా సాగుతున్నాయి. గంజాయి ఇతర మత్తు పదార్థాలతో పాటు ప్రభుత్వం గుట్కా, పాన్ మసాలా, తంబాకు ఉత్పత్తులను పూర్తిగా నిషేధించింది. అయినప్పటికీ సంబంధిత అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడంతో ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. గుట్కా, తంబాకు, పాన్ మసాలా ఉత్పత్తులను పక్క రాష్ట్రాలైన కర్ణాటక ఆంధ్రప్రదేశ్ నుండి గద్వాల తో పాటు వనపర్తి జిల్లాలో రవాణా జోరుగా సాగుతుంది. హైదరాబా ద్ నుండి కొంత మంది వ్యాపారులు రాత్రి వేళలో జిల్లా కేంద్రాలకు చేరుస్తున్నారని విమర్శలు సైతం ఉన్నాయి. పట్టణాలతో మొదలుకొని గ్రామాల వరకు ఈ దందా కొనసాగుతున్నప్పటికీ పోలీసులు పట్టించుకోకపోవడం వెనుక పలు విమర్శలకు దారితీస్తున్నాయి గుట్కా పాన్ మసాలా తంబాకు వివిధ రకాల ఉత్పత్తులను తీసుకున్న వారు అనారోగ్యానికి గురవుతున్నారని క్యాన్సర్ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని ప్రభుత్వం నిషేధించింది. సంబంధిత అధికారులు ఈ గుట్కా దందాపై దృష్టి సారించకపోవడంతో కొన్ని కిరాణా షాపుల్లో పాన్ షాపుల్లో గ్రామాల్లోని దుకాణాలలో గుట్కాలు యదేచ్ఛగా దొరుకుతున్నాయి. వీటికి అలవాటు పడిన వారు అనారోగ్యానికి గురవుతున్నా రు. వనపర్తి, గద్వాల జిల్లా కేంద్రాలలో బీ హార్ ఉత్తర ప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు భవన నిర్మాణాలు ఇతర కార్మికులుగా పనిచేస్తున్నారు. వారిలో దాదాపు ఎక్కువ మటుకు గుట్కా ప్యాకెట్లు తీసుకొని అనారోగ్యానికి గురి అవుతున్నారు. జిల్లా లోని కొంతమంది బడా వ్యాపారులు పక్క రాష్ట్రాల నుండి గుట్కా ప్యాకెట్ల ను భారీగా దిగుమతి చేసుకొని కిరాణా షాపులకు పాన్ షాప్ లకు సరఫరా చేస్తున్నారు. గుట్కాలు, పాన్ మసాలా తంబాకు ఉత్పత్తులకు రకరకాల పేర్లను పెట్టి వినియోగదారులను ఆకర్షిస్తున్నారు. ఈ గుట్కా ప్యాకెట్లు అమ్మకాలపై నిషేధం ఉండడంతో మార్కెట్లో భారీగా డిమాండ్ ఉండడంతో ఆసరాగా చేసుకున్న కొంతమంది వ్యాపారులు ఎమ్మార్పీకి కాకుండా అధిక రేట్లకు అమ్మకాలు చేపడుతున్నట్లు సమాచారం. ప్రభుత్వం నిషేధించిన గుప్తవిక్యాలు జిల్లాలో జోరుగా సాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు దృష్టి సారించ డం లేదని విమర్శిస్తున్నారు. కొన్ని షాపుల్లో బహి రంగంగా అమ్ముతున్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని జరుగుతు న్న గుట్కా దందాను పూర్తిగా నిర్మూలించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# వేసవి సెలవుల్లో సర్కారీ స్కూళ్ల అడ్మిషన్లు



**హైదరాబాద్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే విషయమై సర్కార్ దృష్టిసారించింది. వేసవి సెలవుల్లో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని జిల్లా ల్లో ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతున్నారు. గతంలో జూన్ 12 నుంచి బడిబాట నిర్వహించేవారు. గతేడాది జూన్ 6 నుంచి ప్రకటించారు. ఈసారి అనధికారికంగా ఉ పాధ్యాయులే స్వచ్ఛందంగా పైఅధికారుల అనుమతి తీసుకొని ముందస్తు బడిబాట చేపడుతు న్నారు. ఏప్రిల్ రెండో వారం నుంచే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు గ్రామగ్రామాన తిరుగుతూ అడ్మిషన్లు చేపడుతుండటంతో ప్రైవేట్‌కు పోటీగా ప్రభుత్వ ఉపాధ్యాయులు సైతం ఇంటింటికీ తిరిగి సర్కార్ బడుల పట్ల ఆకర్షితులయ్యేలా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రైవేట్ బడుల్లో చేరితే వేలల్లో ఫీజులుంటాయని, అదే సర్కార్ బడుల్లో చదివిస్తే ఆ డబ్బులు ఆదా చేసుకోవచ్చని.. భవిష్యత్తులో పిల్లల పైచదువులకు ఉపయోగపడతాయని తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. విద్యాశాఖ పరిధిలోని స్థానిక సంస్థల, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. గత పదేండ్లలో ఏకంగా 8 లక్షల మంది లక్షల మంది విద్యార్థులు తగ్గారు. 2014-15లో 24.85 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో ఉండగా, 2024-25 నాటికి ఆ సంఖ్య 16.86 లక్షలకు పడిపోయింది. 2023-24 విద్యా సంవత్సరంతో పోలిస్తే 2024-25లో మొత్తం 2,63,094 మంది విద్యార్థులు తగ్గారు. వీరిలో ప్రాథమికోన్నత పాఠశాలల స్థాయిలో 64,830 మంది, ఉన్నత పాఠశాలల స్థాయిలో 76,564 మంది ఉన్నారు. ఇక ప్రాథమిక పాఠశాలల్లో ఏకంగా 1,21,700 మంది విద్యార్థులు తగ్గిపోయారు. ఈక్రమంలోనే ఎన్‌రోల్‌మెంట్ పెంచేలా ఈసారి అధికారిక బడిబాటకు ముందే ఉపాధ్యాయులు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీలు కలిసి తల్లిదం డ్రులను, పిల్లలను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల గురించి అవగాహన కల్పించడం. ఉచితంగా నాణ్యమైన విద్య, పుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనిఫారమ్‌లు పంపిణీ గురించి వివరించడం. తల్లిదండ్రులు, పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన విద్య గురించి చెప్పడం. చదువుకు దూరమైన పిల్లలను బడుల్లో చేర్చడం. సర్కారు బడుల్లో చదువుకున్న వాళ్లు గొప్ప వాళ్లయ్యారని వారి చరిత్రను తెలపడం. ఉచిత ఆరోగ్య పరీక్షలు, ఉదయం రాగి జావ, మధ్యాహ్నం భోజనం, డిజిటల్ తరగతులు, ఇంగ్లీష్ మీడియం విద్య గురించి వివరించడం. సొంత భవనాలు, అర్హత కలిగిన ఉపాధ్యాయులు, ఆట స్థలం లాంటి ఇతరత్ర సౌకర్యాల గురించి పేర్కొనడం.

# నిద్రపోతున్న నిఘా సెక్రటేరియెట్ లో నకిలీ ఉద్యోగులు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నకిలీ ఉద్యోగుల చొరబాటు కలకల సృష్టిస్తోంది. తాజా వెలుగులోకి వచ్చిన నకిలీ ఉద్యోగుల వ్యవహారం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తీవ్రంగా కలవరపెడుతోంది. గతంలోనూ సచివాలయంలో భద్రతా లోపాలపై పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో.. ఈ తాజా ఘటన అధికారులను మరింత ఆందోళన కలిగిస్తోంది. దీంతో.. సచివాలయం యొక్క సమగ్ర భద్రతా వ్యవస్థపై ప్రభుత్వం లోతుగా దృష్టి సారించింది. ముఖ్యంగా ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో నిఘా ఏర్పాట్లపై సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) అత్యంత నిశితంగా పరిశీలించింది. గతంలో గుర్తు తెలియని వ్యక్తులు సచివాలయంలోకి చొరబడటం, కీలకమైన సమాచారం లీక్ కావడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో.. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి తరచూ రాకపోకలు సాగించే కీలకమైన మార్గాల్లో సీసీ కెమెరాలు లేకపోవడం జీఏడీ అధికారుల ఆగ్రహానికి కారణమైంది. భద్రతా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ప్రత్యేక రక్షణ దళం (ఎస్పీఎఫ్) యొక్క నిర్లక్ష్యంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ప్రస్తుతం సచివాలయంలో 246 సీసీ కెమెరాలు పనిచేస్తుండగా.. భద్రతా లోపాలను పూడ్చేందుకు మరో 30 కెమెరాలు ఏర్పాటు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. ముఖ్యమంత్రి రాకపోకల మార్గాలతో పాటు, అత్యంత కీలకమైన ఆరో అంతస్తులో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం అత్యున్నత స్థాయిలో నిర్ణయం తీసుకుంది. ఇకపై, సాధారణ ప్రజలు లోపలికి అనుమతించబడే సౌత్ ఈస్ట్ గేటుతో పాటు, అంతర్గత ప్రవేశ ద్వారాల వద్ద కూడా మరింత కఠినమైన, సమగ్రమైన తనిఖీలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం సచివాలయంలో ఎస్పీఎఫ్ రెండు-అంచెల




భద్రతా వలయాన్ని పర్యవేక్షిస్తున్నప్పటికీ.. నకిలీ ఉద్యోగుల చొరబాటు, గతంలో జరిగిన భద్రతా ఉల్లంఘనల నేపథ్యంలో ఈ భద్రతా చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు త్వరలోనే ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు వెలువడే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి యొక్క భద్రతా విషయంలో ఎలాంటి చిన్నపాటి అలసత్వాన్ని కూడా సహించేది లేదని ప్రభుత్వం స్పష్టమైన సంకేతాలు పంపుతోంది. ఈ పరిణామాలు సచివాలయంలో సమూలమైన భద్రతా పునర్వ్యవస్థీకరణకు దారితీసే అవకాశం ఉంది. గతంలోని అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందిఫిబ్రవరిలోనూ ఒక వ్యక్తి తహసీల్దార్ నకిలీ ఐడీ కార్డుతో సెక్రటేరియట్‌లోకి ప్రవేశించి పట్టుబడ్డాడు. అంతకు కొద్ది రోజుల ముందే మరొక వ్యక్తి రెవెన్యూ శాఖ ఉద్యోగిగా నకిలీ ఐడీతో లోపలికి వెళ్లాడు. మరోవైపు... సెక్రటేరియట్ పైభాగంలో డ్రోన్ ఎగురవేస్తున్న ఇద్దరు వ్యక్తులను భద్రతా సిబ్బంది పట్టుకున్నారు. తాజాగా.. ఒక వ్యక్తి తన వ్యక్తిగత వాహనంపై ప్రభుత్వ వాహన స్టిక్కర్‌ను ఉపయోగించి సెక్రటేరియట్‌లోకి అక్రమంగా ప్రవేశిస్తూ పట్టుబడ్డాడు. అతనికి సచివాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగి సహాయం చేసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు.

# సినిమా షో

## తమ్ముడు విడుదల – తెలివైన అడుగు



చాలా ఆశలు పెట్టుకుని చేసిన రాబిన్ హుడ్ తీవ్రంగా నిరాశ పరచడంతో నితిన్ అభిమానులు తమ్ముడు కోసం ఎదురు చూస్తున్నారు. వకీల్ సాబ్ తర్వాత అదే దిల్ రాజు బ్యానర్లో దర్శకుడు వేణు శ్రీరామ్ చేస్తున్న సినిమా కావడంతో అంచనాలు బానే ఉన్నాయి. ప్రస్తుతం చివరి దశ పోస్ట్ ప్రొడక్షన్ లో ఉన్న తమ్ముడుని జూలై 4 విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్టుగా లేటెస్ట్ అప్డేట్. ఇంకా అధికారిక ప్రకటన రాలేదు కానీ ఇంకొద్ది గంటల్లో లేదా రోజుల్లో ఆ లాంఛనం జరిగిపోవచ్చు. ముందు మే లేదా జూన్ అనుకున్నారు కానీ కాంపిటీషన్ దృష్ట్యా ఇప్పుడు జూలై లాక్ చేసుకుని తెలివైన అడుగు వేశారు. ఎందుకంటే నితిన్ కు వరసగా డిజాస్టర్స్ పడ్డాయి. ఒక ఫ్లాప్ తర్వాత మరీ తక్కువ గ్యాప్ లో ఇంకో సినిమా వస్తే దాని ప్రభావం బిజినెస్ తో పాటు ఓపెనింగ్స్ మీద పడుతుంది. ఇలా జరగకుండా ఉండాలంటే పబ్లిసిటీ పరంగా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. వైరల్ ప్రమోషన్లు ప్లాన్ చేసుకోవాలి. ఇవి హడావిడిగా జరిగేవి కాదు. రాబిన్ హుడ్ కు కొంత మేర చేశారు కానీ పనవ్వలేదు. ఈసారి రిపీట్ అనిపించకుండా కొత్త తరహా స్ట్రాటజీలు అవసరం. అందుకే ఏప్రిల్ మినహాయించి ఇంకో రెండు నెలలు సమయం ఉంటుంది కాబట్టి టెన్షన్ లేకుండా అన్నీ చూసుకోవచ్చు. అందుకే జూలై 4 మంచి ఆప్షన్ అని చెప్పొచ్చు. అక్కా తమ్ముడు సెంటిమెంట్ మీద కమర్షియల్ కథ రాసుకున్న వేణు శ్రీరామ్ ఈ తమ్ముడుని పెద్ద బడ్జెట్ తోనే తెరకెక్కించారు. ఒక్క ఫైట్ కే రెండు కోట్లకు పైగా ఖర్చు పెట్టడం నితిన్ కు గతంలోనే జరగలేదు. ఇలాంటి యాక్షన్ ఎపిసోడ్స్ చాలా బాగా వచ్చాయని అంటున్నారు.

## సలార్ సంగీత దర్శకుడు డైరెక్టరయ్యాడు...



కెజిఎఫ్, సలార్ తో టాలీవుడ్ ప్రేక్షకులకూ దగ్గరైన సంగీత దర్శకుడు రవి బస్రూర్ మెగా ఫోన్ చేపట్టాడు. ఈయన డైరెక్షన్ చేసిన వీర చంద్ర హాస మొన్న శుక్రవారం కర్ణాటక థియేటర్లలో పెద్ద ఎత్తున విడుదలయ్యింది. పాజిటివ్ టాక్ తో మంచి వసూళు తెచ్చుకునే దిశగా పరుగులు పెడుతోంది. తెలుగు డబ్బింగ్ వచ్చే వారం ఏప్రిల్ 25 రిలీజ్ చేస్తున్నారు. మరీ ఆలస్యం చేయకుండా త్వరగా తీసుకురావడం మంచి ఆలోచనే. జానపద కళల మీద విపరీతమైన ఇష్టమున్న రవి బస్రూర్ ఈ వీరచంద్రహాస కోసం యక్షగానం నేపథ్యాన్ని తీసుకున్నాడు. పది నిమిషాలు తక్కువ మూడు గంటల నిడివితో దీన్ని రూపొందించాడు. థియేటర్ ఎక్స్ పీరియన్స్ పరంగా చెప్పాలంటే ఇదో కొత్త అనుభూతిని ఇవ్వనుంది. తెలుగు వాళ్ళకూ పరిచయమున్న యక్ష గానం కొత్త జనరేషన్ కు తెలియకుండా పోయింది. అయితే కన్నడనాట దీనికి ఆదరణ ఉంది. అందుకే రవి బస్రూర్ ఈ ప్రపంచాన్ని సరికొత్తగా పరిచయం చేయాలని ఇలాంటి బ్యాక్ డ్రాప్ ఎంచుకున్నాడు. సంగీతం తనే సమకూర్చుకుని రెండు బాధ్యతలు నెరవేర్చాడు. అయితే మ్యూజిక్ డైరెక్టర్లు దర్శకులుగా మారిన దాఖలాలు ఇప్పటి తరంలో అస్సలు లేవు. ఇళయరాజా, కీరవాణి, మణిశర్మ, రాజ్ కోటి, ఏఆర్ రెహమాన్, దేవిశ్రీ ప్రసాద్, తమన్, మిక్కీ జె మేయర్ ఇలా ఎవరూ దీని జోలికి వెళ్ళిందే లేదు. కానీ రవి బస్రూర్ ఈ సాహసం చేశాడు. వీరచంద్రహాసలో మరో విశేషం ఏంటంటే శాండల్ వుడ్ స్టార్ శివరాజ్ కుమార్ ఒక కీలకమైన క్యామియో చేయడం. జైలర్, పెద్ది ద్వారా మనకూ దగ్గరైన ఈ సీనియర్ నటుడి స్క్రీన్ ప్రెజెన్స్ చంద్రహాసకు బాగా ఉపయోగపడిందని అక్కడి టాక్. తెలుగు వాళ్ళకూ పరిచయమున్న యక్ష గానం కొత్త జనరేషన్ కు తెలియకుండా పోయింది. అయితే కన్నడనాట దీనికి ఆదరణ ఉంది. అందుకే రవి బస్రూర్ ఈ ప్రపంచాన్ని సరికొత్తగా పరిచయం చేయాలని ఇలాంటి బ్యాక్ డ్రాప్ ఎంచుకున్నాడు. సంగీతం తనే సమకూర్చుకుని రెండు బాధ్యతలు నెరవేర్చాడు.

# 'కింగ్ డమ్' మాట మీద ఉంటేనే...



విజయ్ దేవరకొండ కెరీర్ లో అత్యంత ఖరీదైన ప్యాన్ ఇండియా మూవీగా రూపొందుతున్న కింగ్ డమ్ విడుదల మే 30 అని గతంలోనే ప్రకటించారు. ఇంకో నలభై రోజులు మాత్రమే ఉండటంతో ఖచ్చితంగా ఆ డేట్ ని అందుకోలేదేమోననే అనుమానాలు ఇండస్ట్రీ వర్గాల్లో మొదలయ్యాయి. కొందరు ఒక అడుగు ముందుకేసి వాయిదా పక్కా అని ప్రచారం మొదలుపెట్టారు. కానీ సితార ఎంటర్ టైన్మెంట్స్ మాత్రం డెడ్ లైన్ మీటయ్యేందుకు సర్వ శక్తులు ఒడ్డుతున్నట్టు సమాచారం. ప్రస్తుతానికి డబ్బింగ్ పనులు వేగవంతం చేశారు. ఇటీవలే హీరో పార్ట్ మొదలై దాని తాలూకు ఫోటోలు సోషల్ మీడియాలో విడుదల చేశారు. అసలు సమస్య అనిరుధ్ రవిచందర్ తో ఉంది. తనేమో బిజీగా ఉన్నాడు. రీ రికార్డింగ్ కి తగినంత సమయం ఇస్తేనే బెస్ట్ రాబట్టుకోవచ్చు. హడావిడి చేసి ఒత్తిడి తెస్తే అవుట్ పుట్ తేడా కొడుతుంది. కమల్ హాసన్ ఇండియన్ 2, అజిత్ పట్టుదల దానికి ఉదాహరణ. అయితే అనిరుధ్ కు కింగ్ డమ్ దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో నాని జెర్సీ నుంచే మంచి బాండింగ్ ఉంది. పైగా తెలుగులో సితార సంస్థకు అతనిచ్చే ప్రాధాన్యం ఎక్కువ. ఇది దృష్టిలో పెట్టుకుంటే కనక బీజీఎమ్ కోసం క్వాలిటీ టైం ఇచ్చే అవకాశాలు లేకపోలేదు. కింగ్ డమ్ కోసమే గౌతమ్ తిన్ననూరి తన మరో సినిమా మేజిక్ పోస్ట్ ప్రొడక్షన్ ఆపేశాడు. సో కింగ్ డమ్ మాట మీద ఉంటేనే మంచిది. ఎందుకంటే జూన్ లో కుబేర, కన్నప్ప లాంటి ప్యాన్ ఇండియా సినిమాలు క్యూ కట్టి ఉన్నాయి. ఒకవేళ హరిహర వీరమల్లు కనక మేలో రాకపోతే అది కూడా జూన్ కు వెళ్తుంది. అప్పుడు ఓపెనింగ్స్ పరంగా కింగ్ డమ్ కు ఇబ్బందులు తలెత్తే అవకాశాలను కొట్టిపారేయలేం. పైగా అన్ని భాషల్లో విడుదల కాబట్టి సోలో డేట్ కోసం చాలా కసరత్తు చేసి మే 30 లాక్ చేసుకున్నారు. వదులుకుంటే చిక్కులు తప్పవు.

## ప్రియదర్శి షాకింగ్ కామెంట్స్....



కంటెంట్ ఉన్న సినిమాలను ఎంచుకుంటూ హీరోగా ఒకొక్క మెట్టు పైకి ఎక్కుతున్నాడు నటుడు ప్రియాదర్శి.. కమెడియన్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత వరుసగా సినిమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. పెళ్లి చూపులు సినిమాలో తన కామెడీ టైమింగ్ తో ఒక్కసారిగా పాపులర్ అయ్యేడు ప్రియదర్శి. ఆతర్వాత ఎన్నో సినిమాల్లో కమెడియన్ గా చేశాడు. ఆతర్వాత హీరోగా మారి పలు సినిమా చేసి మెప్పించాడు. ఇక ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన సినిమాల్లో బలగం సినిమా ఎంత పెద్ద హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బలగం సినిమాతో ప్రియదర్శి క్రేజ్ మారిపోయింది. తన నటనతో బలగం సినిమాకు వన్ ఆఫ్ ది హైలెట్ గా నిలిచాడు దర్శి. ఈ సినిమా తర్వాత ఇప్పుడు వరుసగా సినిమాలు చేసి మెప్పిస్తున్నాడు. ఇటీవల కోర్ట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. నాని నిర్మాతగా వ్యవహరించిన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. థియేటర్స్ లో కోర్ట్ సినిమాకు మంచి రెస్పాన్స్ అందుకుంది. అలాగే ఇప్పుడు ఓటీటీలోనూ అదరగొడుతుంది ఈ మూవీ.. ఇక ఇప్పుడు సారంగపాణి జాతకం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు దర్శి. ఇదిలా ఉంటే తాజాగా దర్శి చేసిన కామెంట్స్ ఇండస్ట్రీలో హీట్ పుట్టిస్తున్నాయి. తన కెరీర్ లో చెత్త సినిమా అంటూ దర్శి కామెంట్స్ చేశాడు. ప్రియదర్శి నటించిన సినిమాల్లో మిఠాయి సినిమా ఒకటి.. ఈ సినిమా చేసి తాను తప్పు చేశా అని అన్నారు. ఆ సినిమా తన కెరీర్ లో ఓ చెత్త సినిమా అని.. ఆ సినిమాను నేను మనస్ఫూర్తిగా ఒప్పుకోలేదు. డైరెక్టర్ కూడా అంత ఆసక్తిగా ఆ సినిమా చేయలేదు.

## బిగ్ బాస్ ఆఫర్‌పై అమర్ దీప్ భార్య ఏమన్నదంటే..



బుల్లితెరపై పలు సీరియల్స్ చేసి హీరోగా మంచి పాపులారిటీని సొంతం చేసుకున్నాడు అమర్ దీప్. పలు సీరియల్స్, టీవీ షోలతో ఫేమస్ అయిన అమర్ దీప్ ఆ తర్వాత బిగ్ బాస్ సీజన్ 7లోకి అడుగుపెట్టాడు. విన్నర్ మెటిరియల్ గా షోలోకి ఎంట్రీ ఇచ్చిన అమర్ దీప్.. తన ఆట తీరుతో మరింత మంది అభిమానులను సొంతం చేసుకున్నాడు. ఇక ఈ షోలో రన్నరప్ గా నిలిచిన సంగతి తెలిసిందే. బిగ్ బాస్ షో తర్వాత పలు షోలలో పాల్గొంటున్నాడు. అలాగే అతడి భార్య తేజస్విని గౌడ సైతం సుపరిచితమే. పలు సీరియల్స్ ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది. వీరిద్దరి కొన్నాళ్లు ప్రేమలో ఉండి 2022లో పెళ్లి చేసుకున్నారు. అయితే కొద్దిరోజులుగా వీరిద్దరి పర్సనల్ లైఫ్ గురించి సోషల్ మీడియాలో అనేక రూమర్స్ వినిపిస్తున్నాయి. అలాగే తేజస్విని గౌడ ఈసారి బిగ్ బాస్ రియాల్టీ షోలోకి వెళ్లే ఛాన్స్ అందుకుందని.. త్వరలో రాబోయే సీజన్ కు వెళ్లనుందనే టాక్ నడుస్తుంది. ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తేజస్విని బిగ్ బాస్ షోకు వెళ్లడం పై క్లారిటీ ఇచ్చింది. తన ఆట తీరుతో మరింత మంది అభిమానులను సొంతం చేసుకున్నాడు. ఇక ఈ షోలో రన్నరప్ గా నిలిచిన సంగతి తెలిసిందే. బిగ్ బాస్ షో తర్వాత పలు షోలలో పాల్గొంటున్నాడు. అలాగే అతడి భార్య తేజస్విని గౌడ సైతం సుపరిచితమే. పలు సీరియల్స్ ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది. వీరిద్దరి కొన్నాళ్లు ప్రేమలో ఉండి 2022లో పెళ్లి చేసుకున్నారు. తనకు లాస్ట్ టైం కూడా బిగ్ బాస్ నుంచి ఆఫర్ వచ్చిందని.. మీటింగ్ కు కూడా వెళ్లి వచ్చానని తెలిపింది. అంతకు ముందు వెళ్దాం అనుకున్నప్పటికీ అమర్ దీప్ బిగ్ బాస్ షోకు వెళ్లొచ్చిన తర్వాత తనకు అంతగా ఇంట్రెస్ట్ లేదని తెలిపింది.

## సంక్షోభంలో ఏఎం రత్నం...



ఒకప్పుడు దక్షిణాదిన ఒక వెలుగు వెలిగిన నిర్మాతల్లో ఏఎం రత్నం ఒకరు. శ్రీ సూర్య మూవీస్ అనే బేనర్ కనిపిస్తే చాలు.. ఆ చిత్రం మీద భారీ అంచనాలు ఏర్పడేవి. కర్తవ్యం, భారతీయుడు, స్నేహం కోసం, ఖుషి లాంటి భారీ విజయాలతో నిర్మాతగా వైభవం చూశారాయన. ఆ రోజుల్లో ఉన్న బడ్జెట్ పరిమితులను ఏమాత్రం పట్టించుకోకుండా భారీగా ఖర్చు పెట్టి సినిమాలు తీసేవారాయన. ఎందరో నిర్మాతలకు ఆయన స్ఫూర్తిగా నిలిచారు. కానీ ఎలాంటి నిర్మాతకైనా నిలకడగా విజయాలు సాధించడం కీలకం. అవి లేకే రత్నం కూడా వెనుకబడిపోయారు. ముఖ్యంగా తన కొడుకు జ్యోతికృష్ణ దర్శకత్వంలో తీసిన సినిమాలన్నీ ఆయన్ని దారుణంగా దెబ్బ కొట్టాయి. వేరే చిత్రాలు కూడా వర్కవుట్ కాక.. కొన్నేళ్ల సినిమా నిర్మాణానికే దూరం అయిపోయారు రత్నం. మళ్లీ ఆయన చాలా గ్యాప్ తర్వాత మొదలుపెట్టిన పెద్ద సినిమా.. హరిహర వీరమల్లు. ఈ సినిమా కోసం దయానందరెడ్డి అనే భాగస్వామిని కూడా తెచ్చుకున్నారు. పవన్ కళ్యాణ్ హీరో.. క్రిష్ దర్శకుడు.. పైగా పీరియడ్ స్టోరీ.. ఇంకేముంది బాక్సాఫీస్ బద్దలే అనుకున్నారంతా. సినిమా మొదలైనపుడు, టీజర్ వచ్చినపుడు హైప్ మామూలుగా లేదు. కానీ పవన్ కళ్యాణ్‌కు ఉన్న ఇతర సినిమా, రాజకీయ కమిట్మెంట్ల ప్రభావం 'వీరమల్లు'పై పడి ఆ సినిమా అన్యాయం అయిపోయింది. మొదలైన ఐదేళ్లకు కూడా రిలీజ్ కాని పరిస్థితి. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడ్డ 'వీరమల్లు'ను మే 9 నుంచి కూడా పోస్ట్ పోన్ చేశారన్నది స్పష్టం. ఇంకా అధికారిక ప్రకటన అయితే రాలేదు. చివరి షెడ్యూల్ చిత్రీకరణకు పవన్ ఎప్పుడు హాజరవుతాడో క్లారిటీ లేదు. ఇప్పటికే సినిమా బడ్జెట్ తడిసి మోపెడైంది. వడ్డీల భారం మోయలేనంతగా మారింది. మరోవైపు సినిమాకు ఇంతకుముందున్న హైప్ అంతా తగ్గిపోయింది. ముఖ్యంగా తన కొడుకు జ్యోతికృష్ణ దర్శకత్వంలో తీసిన సినిమాలన్నీ ఆయన్ని దారుణంగా దెబ్బ కొట్టాయి. వేరే చిత్రాలు కూడా వర్కవుట్ కాక.. కొన్నేళ్ల సినిమా నిర్మాణానికే దూరం అయిపోయారు రత్నం.

## ఖుష్బూ 'ఎక్స్' ఖాతా హ్యాక్...



సినీ నటి, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ 'ఎక్స్' ఖాతా హ్యాక్ అయింది. శుక్రవారం అర్ధరాత్రి నుంచి ఆమె ఎక్స్ ఖాతాలో వరుస సందేశాలు పోస్ట్ అవుతున్నాయి. ఆయా మెసేజ్‌లు చూసిన నెటిజన్లు ఆమె 'ఎక్స్' ఖాతా హ్యాకైందని భావించారు. ఈ క్రమంలోనే ఖుష్బూ దీనిపై క్లారిటీ ఇచ్చారు. తన ఇన్‌స్టా వేదికగా తాజాగా ఒక పోస్ట్ పెట్టారు. తన అకౌంట్ హ్యాకైందని.. హ్యాకర్ల నుంచి తనకు సందేశం కూడా వచ్చిందని ఆమె చెప్పారు. " నా ఎక్స్ (ట్విటర్) ఖాతా హ్యాకయ్యింది. ఎంత ప్రయత్నించినా లాగిన్ కాలేకపోతున్నా. ఐడీ, పాస్‌వర్డ్ వివరాలను అది తీసుకోవడం లేదు. గడిచిన కొన్ని గంటల్లో నా పేజీలో పోస్ట్ అయిన ఏ సందేశం నాది కాదు. సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నాం. నా ఖాతాలో ఎలాంటి సందేశాలు వచ్చినా దయచేసి అది నేను చేయలేదని గ్రహించండి. అప్పటి వరకూ ఇన్‌స్టా వేదికగా నేను అందరికి అందుబాటులో ఉంటా" అని ఆమె పోస్ట్ పెట్టారు. తన ఖాతాను హ్యాక్ చేసిన వ్యక్తి నుంచి తనకు వాట్సాప్ మెసేజ్ వచ్చిందని ఆమె తెలియజేశారు. హ్యాకర్ ఫోన్ నంబర్‌తోపాటు పంపిన సందేశాన్ని స్క్రీన్ షాట్ తీసి షేర్ చేశారు. "హారు ఖుష్బూ నీ ట్విటర్ ఖాతాను నేనే హ్యాక్ చేశా. నీ ఖాతా మాకు ఏ విధంగాను ఉపయోగపడుతుందనుకోను" అని అందులో రాసి ఉంది. ఈ సందేశాన్ని షేర్ చేసిన ఆమె.. ఈ విషయంపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని తమిళనాడు సైబర్ క్రైమ్ విభాగాన్ని కోరారు. అంతేకాకుండా హ్యాకర్ తన పేజీలో క్రిప్టో కరెన్సీ గురించి పోస్టులు పెడుతున్నారని ఆమె చెప్పారు. తాను దానిని ప్రోత్సహించడం లేదని తెలిపారు. సెలబ్రిటీల సోషల్‌మీడియా ఖాతాలు హ్యాక్‌కు గురి కావడం ఇదేం తొలిసారి కాదు. ఇటీవల సింగర్ శ్రేయాఘోషల్, మంచు లక్ష్మి, త్రిష ఖాతాలు హ్యాక్ అయ్యాయి. తన ఇన్‌స్టా వేదికగా తాజాగా ఒక పోస్ట్ పెట్టారు. తన అకౌంట్ హ్యాకైందని.. హ్యాకర్ల నుంచి తనకు సందేశం కూడా వచ్చిందని ఆమె చెప్పారు. " నా ఎక్స్ (ట్విటర్) ఖాతా హ్యాకయ్యింది. ఎంత ప్రయత్నించినా లాగిన్ కాలేకపోతున్నా. ఐడీ, పాస్‌వర్డ్ వివరాలను అది తీసుకోవడం లేదు.

Edited, Published and Owned by **Ramancharla Srikanth** & Printed by **V. Raj Kumar** at **RK PRINTERS**, # 1-7-210/2, Kamala Nagar, Opp ECIL Bus Stop, ECIL, Hyderabad, Telangana - 500062 & Published from Sri Lakshmi Narsimha Colony, Flat No.106. Balaji Nagar, Kapra, Medchal Dist., Telangana - 500087. **RNI No.: TELTEL/2023/90269**. Editor: **RAMANCHARLA SRIKANTH**, Mob: **9963708331**, Email: telanganashaan331@gmail.com